విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బుధవారం 10 సెప్టెంబరు, 2025 4 పేజీలు

సిపిఐ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-నెల్లూరు: యల్లాయపాలెంలో గల సిపిఐ కార్యాలయాన్ని సందర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగేలా సాయి మంగళవారం సందర్శించారు. ఆయనతోపాటు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిల్లాని ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుపి లీల మోహన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, కోవూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బొమ్మి విజయ్ కుమార్ తదితరులు ఘనంగా ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరిగిల సాయి మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని అదేవిధంగా యువజన, మహిళ, రంగాలను మరింత అభివృద్ధి చేసిన పార్టీని మరింత బలోపేతంచే దుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే విధంగా

5కే రన్: డిఎంహెచ్‌వో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రజలలో ఎయిడ్స్ పై విస్తృత అవగాహన కల్పించే విధంగా 5కే మారథాన్ రెడ్ రిబ్బన్ రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి వేదయపాలెం వద్ద ఉన్న శ్రీనివాసులు రెడ్డి విగ్రహం వరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ,వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదు కిలోమీటర్ల రెడ్ రిబ్బన్ మారథాన్ రన్ ను నిర్వహించారు. మారథాన్ రన్ ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు ఐదు కిలోమీటర్ల మారథాన్ రన్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువనూ వదలని కబ్జాకోరులు

చెముడుగుంట పంచాయతీలో పంట కాలువను సైతం వదలని కబ్జాకోరులు
కళ్ళు మూసుకున్న ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:చెరువుకు సాగునీరందించే పంట కాలువను ప్రహరీ నిర్మాణానికి ఏకంగా దిశనే మార్చడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అనుమతి లేకుండా రాత్రికి రాత్రే జరిగిన ఈ ఘటనను చూసి స్థానికులు, రైతులు కంగుతిన్నారు.ఎవరూ పట్టించుకోకపోవడంతో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. వెంకటాచలం మండలం చెముడుగంట పంచాయతీ పరిధిలో ఉన్న కంచాలి గుంట చెరువు కింద సుమారు 150 ఎకరాల వరకు ఆయకట్టు సాగవుతోంది. కనుపూరు ప్రధాన కాలువకు అనుసంధానంగా ఉన్న తిక్కవరప్పాడు బ్రాంచి కాలువ నుంచి ప్రత్యేక కాలువ ద్వారా కంచాలి గుంటకు నీరు సరఫరా అవుతోంది. పవన్ కాలనీ వద్ద జాతీయ దాటిన తరువాత రెండు కాలువలుగా చీలి.. ఒక కాలువ బురాన్పూర్ చెరువులోకిమరొక కాలువ నేరుగా కంచాలి గుంటకు వెళుతోంది. చెరువు నిండితే అక్కడి నుంచి కల్లూరుపల్లికి చెరువుకు నేరుగా వెళతాయి.జాతీయ రహదారి నుంచి కంచాలి గుంట చెరువుకు మధ్యలో స్థిరాస్తి వ్యాపారం జోరందుకుంది. నగరంలో అమాంతం ధరలు పెరగ డంతో శివారు ప్రాంతాల్లో వెంచర్లు వేస్తున్నారు. అయితే చెరువు కట్ట సమీపంలో ఒకరు స్థలానికి ప్రహరీ నిర్మిస్తున్నారు. మూలగా వెళుతున్న కాలువ అడ్డుగా భావించి రాత్రికి రాత్రే దిశను మార్చా రు. కాలువను పక్కకు మార్చడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా చేయడంపై పలు వురు ప్రశ్నిస్తున్నారు. నీటిపారుదలశాఖ ఏఈ వాసుదేవరావు మాట్లాడుతూ కాలువ పక్కకు మార్చిన విషయం నాదృష్టికి రాలేద న్నారు. కాలువ స్థితిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. చూడాలి ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటారో ...?

పెద్దపవని పై ఓవర్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-కావలి: ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు దాదాపు పుష్కర కాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని పై ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ.ఈ కార్యాలయ సూపర్డెంట్ కు ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు మాట్లాడుతూ... సుమారు పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్ద పవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 100 గ్రామాల ప్రజలకు, కావలి పట్టణంలోని వైకుంఠపురం, జనతా పేట, తదితర ప్రాంతాల ప్రజలకు అవసరమైన ఫ్లైఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు పట్టణం పెరుగుతున్నది, గ్రామాల నుండి వలసలు పెరిగిపోయి పట్టణము మరింత ఇరుకుగా తయారవుతున్నది. మరోవైపు అందుకు తగినట్లుగా ప్రజల రాకపోకలకు ప్రయాణాలకు తగినంత రహదారులు బ్రిడ్జిలు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాక ట్రాఫిక్ సమస్యలతో నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణంలో ఉన్న ఉదయగిరి బ్రిడ్జి నిత్యం రిపేర్లకు గురవడం ఫలితంగా ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది కలగడం ఒకవైపు చూస్తూనే ఉన్నామని ఇటువంటి తరుణంలో పట్టణానికి మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి అవసరమని అన్నారు. ఉదయగిరి బ్రిడ్జి పైన భారీ వాహనాలు తిరుగుతున్నాయి ప్రజల రాకపోకలు కూడా పెరగడం వలన దాని యొక్క జీవితకాలం తగ్గిపోతుందని భవిష్యత్తులో దీనిపై రాకపోకలు ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందని అన్నారు. పై ఓవర్ బ్రిడ్జి స్థానంలో మరే ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేసినా ప్రజలకు అసౌకార్యం తప్ప మేలు జరగదని అన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి తో ప్రజలు వనకూరే ప్రయోజనాలు మరే దానితో కూడా సాధ్యం కాదని అన్నారు. కనుక పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ప్రజలందరూ భవిష్యత్తులో ఇబ్బందులు లేనటువంటి శాశ్వత పరిష్కారమైన పెద్ద పవని పై ఓవర్ బ్రిడ్జి కోసం జరుగుతున్న ఉద్యమంలో తమకు మద్దతు నివ్వాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు ప్రజలను కోరారు. ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, సిపిఐ రాష్ట్ర నాయకులు దామ అంకయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్. లక్ష్మిరెడ్డి, సిఐటియు నాయకులు కృష్ణ మోహన్ లు ఉన్నారు.

ముత్తుకూరులో మినీ స్టేడియం :సోమిరెడ్డి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ముత్తుకూరు మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తున్నట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్ వై ఎస్ ముత్తుకూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో ముత్తుకూరులో మినీ స్టేడి యం కొరకు సుమారు 11 ఎకరాలను సిద్ధం చేయగా, అప్పటి ప్రతిపక్ష వైసిపి నాయకులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది అన్నారు. దీంతో స్టేడియం పనులు ఆగిపోయాయి అన్నారు. అనంతరంఅధికారులకు వచ్చిన వైసిపి ప్రభుత్వం ముత్తుకూరుకు స్టేడియం లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు వెనుక భాగం ఉన్న సుమారు 5 ఎకరాలలో అదా నీకు క్రిష్టపట్నం పోర్టు సిఎస్ఆర్ నిధులతో సుమారు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలతో మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు టెండర్లు కూడా పిలవడం జరిగింది అన్నారు. ముత్తుకూరు పంచాయతీని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం దత్త తీసుకోవడం జరిగిందన్నారు. సుమారు 28 వేల జనాభా కలిగిన, 16 వేల ఓట్లు కలిగిన ఈ మేజర్ పంచాయతీని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారన్నారు. అలాగే 430 సోలార్ లైటింగ్ లు కూడా ఏర్పాటు చేస్తారన్నారు. సెయిల్ కంపెనీ ఇప్పటికే నియోజకవర్గంలో ఆరోగ్య కేంద్రాలలో కోటి 90 లక్షల రూపాయలతో అవసరం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం 42 వాటర్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం పిఎసిఎస్ చైర్మన్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ సన్నారెడ్డి కల్పనా రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, నాయకులు ఈదురు రాం ప్రదీప్ రెడ్డి, అక్కయ్య గారు ఏడుకొండలు, బోలిగర్ల శ్రీను, సుంకర శ్రీనివాసులు, శంకర్, ముత్యం గౌడ్, కొత్తపల్లి రమేష్ కుమార్, బొబ్బేపల్లి అంకయ్య, సతీష్ నాయుడు, భాస్కర్ రెడ్డి, దీవెనయ్య, ఇంగిలాలకోటేశ్వరరావు, రాగల శివకృష్ణ, పల్లికొండ సీనయ్య, వల్లూరు మోహన్ రావు, ఖాదర్ బాషా, పల్లాల రవీంద్ర, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎల్లయ్య, రవి, క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన సతీమణి జ్యోతి గార్ల పెయింటింగ్ చిత్రపటాన్ని ఆయనకు సమర్పించారు. అలాగే నీళ్ల మల్లికార్జున యాదవ్ క్రికెట్ ఆడుతున్న పెయింటింగ్ ఫోటోను కూడా నేల మల్లికార్జున యాదవ్ ఇవ్వడం జరిగింది. అలాగే స్టేడియం వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రవి ఎల్లయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

నేత్రదానం చేసిన దేసు వెంకట రమణయ్య

విశాలాంధ్ర -కందుకూరు : మరణానంతరం నేత్ర దానంతో నలుగురు అంధులకు చూపును ప్రసాదించి వారి కళ్లలో వెలుగులు నింపాడు వెంకట రమణయ్య.కందుకూరు పాత బ్యాంకు బజారు కు చెందిన దేసు వెంకట రమణయ్య మంగళవారం ఉదయం మరణించారు. ఆయన ఆశయం మేరకు వారి కుటుంబ సభ్యులు కందుకూరు "సక్షమ్ " సంస్థ ను సంప్రదించారు. నెల్లూరు ఎల్. వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి నిపుణులు సునీల్ వెంకట రమణయ్య నేత్రాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బిసీడబ్ల్యూయు జిల్లా సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాపూరు: సెప్టెంబర్ 26 వ తేదిన గూడూరు లో జరుగు బిసిడబ్ల్యూయు జిల్లా సదస్సును జయ ప్రదం చెయాలని బీసీ డబ్ల్యూ యు జిల్లా ప్రధాన కార్యదర్శి యం అనిల్ పిలుపు నిచ్చారు.భవన నిర్మాణ కార్మికుల సంఘం, భారత కార్మిక సమైఖ్య సంఘాల జిల్లా కార్యవర్గం అధ్వర్యంలో ఈ నెల 9 వ తేది మంగళవారం స్థానిక సైదాపురం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో సర్కిలర్ 1214 ను రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 26 న గూడూరు లో బీసీ డబ్ల్యూ యు జిల్లా సద స్సును కు సంబంధించిన కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో,ఐ ఎఫ్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు డిపి పోలయ్య, ఐఎఫ్టియుఐ ఎఫ్ టి యు నాయ కులు కె చంగల్ రావు ,బీసీ డబ్ల్యూ యు మండల కార్యదర్శి పెనమాల వెంకటరమణయ్య, బీసీ డబ్ల్యూయు మండల నాయకులు రత్నం, ఐఎఫ్టియు మండల నాయకులు పంతగిరి రత్నయ్య పాల్గొన్నారు.

ఇంటింటా చెత్త సేకరణ: కార్యదర్శి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐవిఆర్ఎస్ గ్రామపంచాయతీలో నెల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య ఆధ్వర్యంలో ఇంటింటి చెత్త సేకరణ అనగా డోర్‌టుడోర్ కలెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని రాపూరు పంచాయతీ కార్యదర్శి కవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కార్మికులు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్టీసి ఎండి,చెర్మన్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని ఏపి ఎస్ ఆర్టీసి లో ఉత్తమ ఉద్యోగుల అభినందన సభకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావును నెల్లూరు జోనల్ రిజనల్ చెర్మన్ సన్నపూ రెడ్డి సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్చంలు అందజెసి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సన్మానించారు. రాపూరు చెన్ను అశోక్ రెడ్డి ,మండల సీనియర్ నాయకులు నల్లవడ్ల వెంకటరమణ రెడ్డి.మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల బిజెపి నాయకులు గాలి అంకబాబు సన్మానించార. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఈడి నాగేంద్ర ప్రసాద్,ఆర్ఎం షేక్ షమీనా,రాపూరు డిపో మేనేజర్ వై అనిల్ కుమార్,ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర- ముత్తుకూరు: ముత్తుకూరు శ్రీ ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002 నుండి 2007 వరకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు ఉన్నత పాఠశాలకు 30 వేల రూపాయలు ఖర్చు చేసి బాస్కెట్బాల్, త్రో బాల్ కోర్టులను ఏర్పాటు చేసి దానికి అవసరమైన మెటీరియల్ అందజేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి కోరిక మేరకు 20 జతల జర్కిన్లు పంపిణీ చేశారు. మంగళవారం ఉన్నత పాఠశాలకు వచ్చిన పూర్వపు విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు అందజేశారు. గత నెలలో జరిగిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఈ ఉన్నత పాఠశాలలో 22 2007 బ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలకు ఈ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మంగళవారం ఆ హామీని నెరవేర్చుకున్నట్టు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థుల ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

- వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అత్యవసర - చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి
- బాంబే రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులకై ఆక్రమణలను వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: రానున్న వర్షాకాలం సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగరపంచాయితి పరిధిలో మురుగు నీటిపారుదలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు పూడికతీత పనులు చేపట్టామన్నారు చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి.పూడిక తీత పనుల కౌన్సిల్ అనుమతికై అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ బాంబే రోడ్డుకు ఇరువైపులా షుమారు 3.5 కిలోమీటర్ల సైడ్ డ్రైన్లు ఆక్రమణలకు గురైవున్నాయన్నారు. తాత్కాలిక, శాశ్వత ఆక్రమణల కారణంగా కాలువలలో పూడిక తీయుటకు వీలులేకుండా ఉన్నందున, మురుగు నీరు పోవుటకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అక్రమణలు కారణంగా వర్షాకాలంలో బాంబే రోడ్డు పై వర్షపు నీరు నిలబడి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పీర్ల కాలువ నుండి బండా దిబ్బ రోడ్డు వరకు గల కాలువ మరియు కే యం హాస్పిటల్ నుండి రాఘవ రెడ్డి కాలనీ వరకు గల కాలువ పూడిక పనులకు 10 లక్షలు వెచ్చిస్తున్నట్టు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి వెల్లడించారు. బాంబె హైవే పక్కన రోడ్డు మార్జిన్లో వ్యాపారలు చేసుకునే వారు ఎవరికి వారు స్వక్షందంగా ఆక్రమాణలు తొలగించుకొని మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో సహకరించాలని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డి బాలకృష్ణ, వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు మరియు కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

యూరియా వాడకంపై అవగాహన

విశాలాంధ్ర- రాపూరు: మండలంలో తూమాయి గ్రామం లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతు లకు అధిక యూరియా వాడకాన్ని తగ్గించమని తెలియజేసినారు ఎక్కువ యూరి యా వాడిన దానివల్ల కలిగే నష్టాలు మరియు భూసారము తర్వాత వాతావరణము కాలుష్యం అవుతు న్నాయని వివరించడం జరిగింది. దీనికి తక్కువ యూరియా నీ వాడి మరియు ప్రకృతి వ్యవసాయం నీ ప్రతి ఒక్కరూ పాటించి భూమిని మరియు వాతా వరణాన్నికాపాడవా లనిరైతులకుఅవగాహనకల్పించడం జరిగింది ఇందులో భాగంగా పీఎండీఎస్ కిట్లు రైతులకు ముందు కు వచ్చిన వారికి కూడా సరఫరా చేసినాము. ఇందులో వ్యవసాయ అధికారి వెలుగు సంబంధించిన అధికారి మరియు ప్రకృతి వ్యవసా య సిబ్బంది వారు కూడా హాజరై నారని మండల వ్యవసాయ అధికా రి సోముసుందరం సుందరం తెలి పారు.

ఆరీఫాకు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాపూరు: ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ,బిసి మరియు మైనారిటీ జిల్లా అధ్యక్షురాలు రాపూరుస్థానికు లు సయ్యద్ ఆరీఫాను రాపూరు లో మంగళ వారం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మజ, అరుణా,రాపూరు మండల జన సేన వీర మహిళా అధ్యక్షురా లు కొండాపురం కస్తూరి డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ వి.హనుమంతయ్యశాలువాలు కప్పి పుష్పగుచ్ఛం లు అందజెసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఆరీఫా మాట్లాడతూ ఆల్ ఇండియా ఎస్సీ , ఎస్టీ, బిసి మరియు మైనారి టీస్ యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయకుమార్ గృహ ప్రవేశం లో పూజలు కాని ప్రార్థనలు లేవు. రాజ్యాంగాన్ని , బహుజనుల దైవం అంబేత్కర్ మరియు పూలేల పటా లతో అంబేత్కరుని గురించివిజయ కుమార్ గానాలతో గృహాప్రవేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమం లో జాతీయ అధ్య క్షులు దేగా రవి రాఘవేంద్ర, తమిళ నాడు రాష్ట్ర అధ్యక్షులు జితేంద్ర, బిజెపి మండలఅధ్యక్షులు దూడల పెంచ లయ్య మరియు నాయకులు,మిత్రులు పాల్గొన్నారు.

మాతృ,శిశు మరణాలు నివారించాలి

విశాలాంధ్ర-కావలి ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకములో బాగంగా డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, సర్వాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు వైద్య శిబిరం జరిగింది. ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి.ప్రతిమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మాతృ మరణాలు, శిశు మరణాలు నివారించవచ్చన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి లోనీ స్థానిక చెంచు రెడ్డి భవన్లో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత మండల ఆరో మహాసభ జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్కే కాజా బి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆంటోనీ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల హక్కుల కొరకు, ఉపాధి హామీ అమల కొరకు సంఘటితంగా పోరాడాలన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు గడ్డం మాల్యాద్రి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యమై పోరాడి గ్రామ సేవలో అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

యువత ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: దేశ భవిషత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు వుందన్నారు డాక్టర్ అర్జున్ రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఆయన కోవూరు నియోజకవర్గ యువ నాయకులతో భేటీ అయి ప్రజా సమస్యలపై చర్చించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇంటింటి ప్రచారం చేసి తన తల్లి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించిన అర్జున్ రెడ్డికి నియోజకవర్గ వ్యాప్తంగాయువతతో మంచి సంబంధాలున్నాయి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవ లూరు, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి టిడిపి నాయకులు మోర్ల మురళి, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు డిపాజిట్, బాండులు మిస్సింగ్

ది నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సందుగల 'శ్రీశ్రీ ప్రగతి ట్రస్టు'కు సంబంధించిన బ్యాంకు డిపాజిట్స్ మేము ఇల్లు మారుతున్న సమయంలో మిస్ అయినవి. కావున సదరు బాండ్స్ ఎవరికైనా దొరికిన అందజేయగలరు.

వివరములు

బాండ్ నెం.	తేది
1). 6536	26.08.2011
2). 6557	07.09.2011
3). 6578	14.09.2011
4).6579	15.09.2011
5). 6615	03.10.2011
6). 7037	10.08.2012
7). 7185	16.11.2012
8). 6635	13.10.2011
9). 6831	25.02.2012
10).6652	25.10.2011

వేములపాటి అజయ్ కుమార్
శ్రీ.శ్రీ. ట్రస్ట్ తరుపున.
సెల్ నె. 9866 20007.

రైతన్నకు బాసటగా వైసిపి అన్నదాత పోరు

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన బుర్రా మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు : రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలని డిమాండ్ చేస్తూ కందుకూరు పట్టణంలో రాష్ట్రవ్యాప్త అన్నదాత పోరు పిలుపులో భాగంగా రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాప్రతినిధులు,వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో జరిగిన రైతు మహాప్రదర్శనలో కదం తొక్కారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు,రైతు ప్రతినిధులతో కూడిన బృందం సబ్ కలెక్టర్ హిమవంశీకి రైతు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల అధ్యక్షులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ, ఈదర రమేష్, నోటి వెంకటేశ్వర్ల రెడ్డి, అనుమోల లక్ష్మీ నరసింహ, నస్నం పోతురాజు, కాపులూరి కృష్ణ, రావులకొల్లు బ్రహ్మానందం, వెలిచెర్ల ధన కోటి, పాశం కొండయ్య, చీమల వెంకటరాజా, పెయ్యల వెంకట రమణయ్య, మర్లపాటి ఆదాము, ఉప్పులూరి రవీంద్ర, కాపులూరి మధు, దొడ్డంరెడ్డి మదన్మోహన్ రెడ్డి, చిట్యాల సురేష్, ఎర్రమల నాగభూషణం, బద్దిపూడి జయరావు, చనమాల కోటేశ్వరరావు, షేక్ రహీం, దేవరకొండ ఆదిలక్ష్మి, తుళ్లూరు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరు కార్యక్రమంలో కదం తొక్కిన వైసిపి నేతలు

విశాలాంధ్ర-జలదంకి: అన్నదాత పోరు కార్యక్రమం జలదంకి మండలంలోని జమ్మలపాలెం గ్రామ కళ్యాణ మండపం నుంచి మంగళవారం ప్రారంభమైంది. వైసిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ గోపాల్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, మండల పార్టీ కన్వీనర్ ఇస్కా మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు కదం తొక్కారు. వ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కావలి ఆర్డిఓ ఆఫీస్కు జలదంకి మండలం వైఎస్పీ నేతలు రాజగోపాల్ రెడ్డి వెంట తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు, గందు వెంకా రెడ్డి, తమ్మినేని సతీష్, బోడి మల్ల కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు కేతి రెడ్డి రవీంద్రారెడ్డి, కొత్తపాలెం నాయకులు మస్తాన్ రెడ్డి, కృష్ణ పాడు మాజీ సర్పంచ్ డాకా గోపాల్ రెడ్డి, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా వైస్సార్సీపీ

విశాలాంధ్ర-కావలి: వైసిపి అధినేత వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా యూరియా బ్లాక్ మార్కెట్ ని నిరసిస్తూ ఈరోజు కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కావలి నియోజక వర్గంలో అన్నదాతకు అండగా వైస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు అందరూ కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. కావలి ఆర్ఎస్ఆర్ కల్యాణ మండపం వద్ద నుండి మొదలైన ఈ ర్యాలీ ఆర్‌డిఓ కార్యాలయం వరకు కొనసా గింది. అనంతరం ఆర్‌డిఓకి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల మీద విన్నతిపత్రం అందజేశారు.

అన్నదాత పోరుకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో జరిగిన అన్నదాత ఫోర్ కు మండలం నుండి మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా వైసీపీ కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. బ్రహ్మదేవం పంచాయతీ నుండి మస్తాన్, జమీల్, సుబ్రహ్మణ్యం, బషీర్, సర్పంచ్ సుధాకర్, పైనాపురం పంచాయతీ నుండి నెల్లూరు శివప్రసాద్, పట్టపు రఘు, ఎంపిటిసి సభ్యులు శివ, నేలటూరు నుండి ఈపూరు కోటరెడ్డి, ఈపూరు గిరిధర్ రెడ్డి, పిడత పోలూరు పంచాయతీ నుండి అనిల్, ఎంపీటీసీ, పొట్టిపాడు నుండి జనార్దన్ రెడ్డి, వల్లూరు నుండి సర్పంచ్ ప్రతాప్, దువ్వూరు వారి పాలెం నుండి దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ అన్నా బత్తిన కృష్ణవేణి, దమ్మాయిపాలెం నుండి పాముల సీనయ్య, ఎంపీటీసీ సభ్యులు, మురళి, దయాకర్ రెడ్డి, పంటపాలెం నుండి చెంగారెడ్డి, దిలీప్ రెడ్డి, సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి, దొరువుల పాలెం నుండి దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, తేజ రెడ్డి, సర్పంచ్ సునంద, ఎంపీటీసీ సభ్యురాలు, కృష్ణపట్నం నుండి రాగాల వెంకటేశ్వర్లు, ముత్తుకూరు నుండి బైన రామయ్య,, అశోక్ కుమార్ రెడ్డి, ఈదురు శ్రీనివాసులురెడ్డి, మల్లూరు నుండి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే నమ్మాలా.....?

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, షేక్. అబ్దుల్ అజీజ్.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నాడు పంట కాలువల్లో పూడిక తీయని వైసిపి ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే రైతులు నమ్మాలా అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. రాష్ట్రంలో ఎరువుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూఎరువుల సరఫరా విషయంలో సమస్యను గుర్తించిన ప్రభుత్వం తొలి రోజు నుంచే పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, ఇప్పటివరకు 6.11 లక్షల మెట్రిక్ టన్నులు రైతులు వినియోగించుకున్నారని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు రైతులు కొనుగోలు చేశారని, డి.ఏ.పీ, ఇతర ఎరువుల వినియోగం కూడా 20% పెరిగిందని అన్నారు. రబీ సీజన్ కోసం 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం చేస్తున్నారని అన్నారు. కాఫీ, మామిడి, పగాకు, మిర్చి,కోకో వంటి పంటల సమస్యలపై వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నారు. పొగాకు రైతుల కోసం రూ.200 కోట్లు, మామిడి రైతుల కోసం రూ.260 కోట్లు, కోకో రైతుల కోసం రూ.20 కోట్లు విడుదల చేశారని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతలోనే రూ.3,200 కోట్లు రైతులకు అందించారు. రూ.13,500 కోట్లతో ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, అవసరమైన ఎరువులు సమయానికి అందిస్తోంది. కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రం వాస్తవాలను దాచిపెట్టి రైతులను మోసం చేస్తూ, రాజకీయ లాభం కోసం అబద్ధపు ప్రచారాలు చేస్తోందని అజీజ్అన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని

రైతులు సద్వినియోగం చేసుకోండి:ఏవో

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్విని చేసుకోవాలని వలేటివారి పాలెం మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి తెలిపారు. మంగళవారం నేకునాంపురం,సింగమనేనిపల్లి గ్రామాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ పంటలలో చీడ పీడలు నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి గోవిందయ్య , ఐసిఆర్పి సిబ్బంది శివకుమారి, సుశీల, గ్రామ నాయకులు పోకూరు మాల్యాద్రి, డి ఎం ఎం టి రాజా, విఆర్ఓ మస్తాన్, వ్యవసాయ సిబ్బంది రోనీ రేచల్, వంశీకృష్ణ, చరణ్ సాయి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని చౌటపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మంగళవారం ఎండిడివో భవాని తనిఖీ చేశారు. మస్టర్ నందు బినామీ పేర్లు రాస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పని ప్రదేశం నందు కూలీల ఫోటోలు రెండుసార్లు అప్లోడ్ చేయవలసి ఉందని ఆమె తెలిపారు. ఈ తనిఖీలు ఆమెతోపాటు ఈసీ ఉమా ఉన్నారు.

భాజపాలో చేరికలు

విశాలాంధ్ర- కందుకూరు : భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో పయనిస్తూ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక దేశంగా ముందుకు పోవుట శుభసూచకమని ఇది భారతీయ జనతా పార్టీకి సాధ్యమని తలంచి నేడు కందుకూరు భారతీయ జనతా పార్టీ శాసనసభ నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు సమక్షంలో నియోజకవర్గంలోని లింగసముద్రం మండలం వెంగళా పురం గ్రామ వాస్తవ్యులు రాతి కింది వేణు, రాతికింది కొండమ్మ లను భారతీయ జనతా పార్టీ కండువులనుకప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య జిల్లా ఎస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం సీనియర్ నాయకులు ముప్పవల భూషయ్య మల్లే ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి సచివాలయం 1 ఇన్చార్జ్ ఎంపీడీవో యం. భవాని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు సచివాలయ సిబ్బంది తమ విధులను విధిగా నిర్వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ యం. రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించిన డైట్ లెక్చరర్

విశాలాంధ్ర-జలదంకి : పాఠశాలల అకాడమిక్ మానిటరింగ్ విషయమై మంగళవారం జలదంకి మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ (మెయిన్) ను డైట్ లెక్చరర్ ఎం పద్మజ పర్యవేక్షించడం జరిగినది.ఈ సందర్భంగా డైట్ లెక్చరర్ ఎం. పద్మజ మాట్లాడుతూ పాఠశాల పరిసరాల వాతావరణం బాగుందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకమును సక్రమంగా అమలు జరుగుతుందని, విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలు బాగున్నాయని తెలియజేశారు. అదేవిధంగా 'సి' మరియు 'డి' గ్రేడ్ విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించవలెనని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. ఇమాన్యుల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర -ముత్తుకూరు: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల విభాగం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. 10 ఉంది ఎస్‌జిటిలను, ఐదు మంది స్కూల్ అసిస్టెంట్లను ఎంపిక చేయడం జరిగింది అని మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సేవాభావంతోనే పని చేయాల్సి ఉంటుందని అని అన్నారు. భావిభారత పౌరులను వివిధ రంగాల అభివృద్ధికి అవసరమైన టువంటి మేధావులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనల్ని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని పూలమాలలతో, సాలు వాలతో సన్మానించారు.

గిడుగు రామ్మూర్తి, కాళోజి నారాయణరావుల

జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:వెంకటాచలంలోని తెలుగు ప్రాచీన విశిష్ట అధ్యయన కేంద్రంలో గిడుగు రామ్మూర్తి, కాళోజి నారాయణరావుల జయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన సెమినార్ ను ప్రారంభించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఐదు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో మాడభూషి సంపత్ కుమార్, ఆచార్య ఆర్వీఎస్ సుందరం, ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఆశాజ్యోతి, రాజగోపాల చక్రవర్తి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాత దాచూరులో

ఆగని అనధికారిక చేపల వేట

నిద్ర మత్తులో మత్స్యశాఖ అధికారులు

విశాలాంధ్ర-కలువాయి: అనధికారికంగా చేపల వేట సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనిగిరిజన మత్స్యకారులు కోరుకుంటున్నారు. కలువాయి మండలం, దాచూరు గ్రామానికి చెందిన కొందరు చేపల వ్యాపారస్తులు అనధికారికంగా బయటి ప్రాంతాలనుండి మత్స్యకారులను పిలిపించుకుని అలివి వలలు, బుట్టలతో డ్యామ్‌లో చిన్న చేప పిల్లలతో సహా పడుతున్నారు. సభ్యత్వం కలిగినటువంటి మత్స్యకారులు ఘటన స్థలానికి చేరుకుని అక్కడ ఆరబెట్టి ఉన్నటువంటి రెండు టన్నుల చేపలను గుర్తించారు. ఈ సందర్భంగా దాచూరు గ్రామానికి చెందిన మత్స్యకారులు మాట్లాడుతూ ఎక్కడో బయటినుండి వచ్చి ఇక్కడ సభ్యత్వం లేని మత్స్యకారులు అక్రమంగా చేపలు పట్టడం వలన తాము జీవనాధారం కోల్పోతున్నామన్నారు. 378 మంది సభ్యత్వం ఉన్నటువంటి తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. వెంటనే బయట ప్రాంతాలనుండి వచ్చిన మత్స్యకారులపై అధికారులు చర్యలు తీసుకుని వారిని బయటకు పంపాలని కోరుకుంటున్నారు.

కొండాపురంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఆకుల వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం కొండాపురంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకట్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఉదయగిరి నియోజకవర్గ పిఒసి కొట్టే వెంకటేశ్వర్లు సారథ్యంలో వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారం చేసే విధంగా ముందుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కొండాపురం మండలం ఉపాధ్యక్షులు అక్బర్ బాషా, రామానుజపురం నీటి సంఘం అధ్యక్షులు ఆకుల వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు బోట్లపాటి తిరుమల ,వాసు, పుష్పాల శ్రీనివాసులు, గిరి ,వీర మహిళ ధనలక్ష్మి ,వేముల మునిష్, కంచుపాటి మహేంద్ర ,మధు చిరంజీవి, మూలగిరి శ్రీనివాసులు, నారాయణ జనసేన నియోజకవర్గం నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, జలదంకి మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, దుత్తలూరు మండల అధ్యక్షులు దుంపలగడ్డ రవికుమార్, కలిగిరి మండలం పార్టీ సీనియర్ నాయకులు దిలీప్, శివరాజు, జలదంకి మండలం పార్టీ ఉపాధ్యక్షులు రఘు, జలదంకి సొసైటీ డైరెక్టర్ జానీ, నాయకులు మాధవరావు, మనోహర్ ,పార్టీ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

విశాలాంధ్ర-ఆత్మకూరు: రెండు రోజుల క్రితం అనంతసాగరం మండలంలో 340 బస్తాల బియ్యాన్ని పట్టుకొని అధికారులు సీజ్ చేసినా రేషన్ మాఫియా తీరు మారలేదు. తెల్లవారు జామున ఏఎస్ పేట నుండి నెల్లూరుకు తరలిస్తుండగా విషయం తెలుసుకున్న ఎస్సై జిలానిబాషా బొలోరో వాహనాన్ని చేదించి వాసిలి వద్ద 120 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసారు. ఇకనైనా ఈ రేషన్ మాఫియా నియంత్రణ అయ్యేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

విశాలాంధ్ర-కావలి: కావలిలో రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై సివిల్ సప్లై డి.టి విజయమ్మ చర్యలు తీసుకున్నారు. కావలి కలుగోలమ్మ పేటలోని షాప్ నెంబర్ 15లో తనిఖీలు నిర్వహించగా, లెక్కల ప్రకారం ఉండాల్సిన దాని కంటే 545 కేజీల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో డీలర్‌పై 6(ఏ) కింద కేసు నమోదు చేయడంతో పాటు, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆర్.ఐ వున్నారు.

వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అన్నదాతకు మద్దతుగా యూరియా బ్లాక్ మార్కెట్ ను నిరసిస్తూ వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నెల్లూరు వీఆర్సీ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు వైఎస్ ఆర్సిపినాయకులు, రైతులతో ర్యాలీజరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డ, వైఎస్ఆర్సిపి మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, రైతులుర్యాలీలో పాల్గొన్నారు.ముందువిఆర్సి సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికికాకాని గోవర్ధన్ రెడ్డి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిరైతు సంఘాల నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతం రైతులకు సంఘీభావంగా వి ఆర్ సి సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. కూటమి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గపు విధానాలను ఖండిస్తూఈరోజు చంద్రబాబు నాయుడి ప్రభుత్వంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కంట కన్నీరు మంచిది కాదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వైఎస్ఆర్సిపి ముందుండి పోరాటం చేయడంలో ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌ని కలిసి రైతు సమస్యలు ,రైతులకు యూరియా సంపూర్ణంగా అందించాలని,అలాగే యూరియా బ్లాక్ మార్కెట్ కు అడ్డుకట్ట వేయాలని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించాలనికోరుతూనేతలు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదాత పోరులో మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కార్యక్రమం ఎంతో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు మాయ మాటలు చెప్పి కనీస గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుందని,ఇంకనైనా వచ్చే ఏడాది నుంచి అయినా రైతులకు కనీస గిట్టుబాటు ధర ఇవ్వాలని వైస్సార్సీపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య , వైసీపీ రాష్ట్ర మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి , వైసీపీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు తోడేటిమణి,యువ నాయకుడు నోటి వినయ్ కుమార్ రెడ్డి ,గడ్డం దిలీప్, చిల్లారు వెంకటేశ్వర్లు, బంక వెంకటేశ్వర్లు రెడ్డి, మహిమలూరు శ్రీనివాసులు, రహీమ్, అనీల్, మహిళా నాయకురాలు కల్పన, మరియు పలు వార్డుల కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు, మండల కన్వీనర్లు, పాల్గొన్నారు.

కార్యకర్తకు కష్టం వస్తే అర్ధరాత్రి అయినా వస్తా

:నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కార్యకర్తలకు కష్టం వచ్చిందంటే అర్ధరాత్రి అయినా స్పందిస్తానని వెల్లడించారు. క్రమశిక్షణకి టీఎన్‌టీయూసి మారుపేరు అన్నారు. ఆటో కార్మికుల కష్టాలను తీర్చేందుకు అందరం కృషి చేస్తామన్నారు. ఆటో కార్మికుల సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆత్మకూర్ బస్టాండ్ వద్ద టిఎన్టియుసి ఆధ్వర్యంలో టీ ఎన్ టీ యూ సి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఐ లవ్ నెల్లూరు స్టిక్కర్ ని ప్రతి ఆటో డ్రైవర్ అతికించుకోవాలన్నారు. ఆటోలకు సంబంధించిన ఇన్సూరెన్సును తానే స్వయంగా చెల్లిస్తానని కోటంరెడ్డి హామీ ఇచ్చారు. ఆటో కార్మికులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత బాలాజీ, సుజన్, సుకుమార్ ఆకుల హనుమంతరావు, వెంగయ్య, ప్రసన్న కుమార్,కటకం మల్లికార్జున,కళ్యాణ్,నాగూర్ నాయుడు ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు

ఎమ్మెల్యే ఆదేశాలతో

తీరిన రైతుల కష్టాలు

విశాలాంధ్ర-జలదంకి.: ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో గోపన్నపాలెం రైతుల కష్టాలు తీరాయి. విద్యుత్ శాఖ అధికారులు నూతనంగా విద్యుత్ స్తంభాలు వేయటంతో పాటు, నూతన వైర్లు వేశారు. వివరాల్లోకి వెళితే గోపన్నపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ పొలాలలో ఉన్న విద్యుత్తు లైన్ల తీగలు తెగి ప్రమాదాల బారినుంచి తప్పించుకున్న ఘటనలు అనేకం జరిగాయి. ఎన్నో సంవత్సరాలుగా పొలాలలో ఉన్న విద్యుత్ లైన్లు తుప్పు పట్టినా కూడా పట్టించుకునే వారు లేక, దాదాపు ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో జంపర్లు పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఐదు ట్రాన్స్ఫార్మర్ల పరిధిలో 25 కనెక్షన్లు ఉన్నా కానీ, పూర్తిస్థాయిలో మోటర్లు ఆడిన దాఖలాలు లేవనే చెప్పుకోవాలి. సంవత్సరాలుగా ఎన్నో దఫాలు విద్యుత్ శాఖ అధికారులకు రైతులు విన్నవించిన పట్టించుకోలేదు. ఈ క్రమంలో ఇటీవల రైతులు ఎర్రం రెడ్డి వెంకటరామిరెడ్డి, తమ్మినేని మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు విద్యుత్ లైన్ల విషయంపై సమాచారం తెలియజేశారు. కొత్త లైన్లు వేయకపోతే దాదాపు 150 ఎకరాలు పంట కోల్పోవాల్సి వస్తుందని రైతన్నలు తమ బాధను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అప్పటికప్పుడు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో విషయాన్ని తెలియజేస్తూ, త్వరితగతిన సమస్యను పరిష్కరించాల్సిందిగా జలదంకి మండల విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే చెప్పిన పది రోజులలోనే జలదంకి ట్రాన్స్కో ఏఈ సునీల్ చర్యలు తీసుకున్నారు. మంగళవారం నూతన వైర్లు ఏర్పాటు చేయటమే కాక, దెబ్బతిని ఉన్న స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను నాటించారు. ఎమ్మెల్యే సహకారం మరువలేని దంటు రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.